# పునరావృతం

- ఎ. పుష్పాంజలి

''టీ తీసుకోండత్తయ్యా'' టీ అందిస్తున్న కోడల్ని ప్రేమగా చూస్తూ టీ తీసుకుంది సుభద్ర. కానీ ఆ చిరునవ్వుని తీరుబాటుగా రిసీవ్ చేసుకునే స్థితిలో లేదు సుష్మ. ఒకటే హడావుడి.

అవతల కిచెన్లో మున్నీకి ఏమేం పనులు చేయాలో చెప్పాలి. భర్తకేం కావాలో చూడాలి. ఆ తర్వాత తయారై తను స్వయంగా నడుపుతున్న కంప్యూటర్ సెంటర్‌కి వెళ్లాలి.

సుభద్ర ఏకైక పుత్రుడు చక్రపాణి సిటీ ఔట్స్కర్ట్స్‌లో వున్న టిన్స్ ఫ్యాక్టరీకి మేనేజింగ్ డైరెక్టర్.

నెమ్మదిగా టీ సిప్ చేస్తోంది సుభద్ర. కిచెన్లో సుష్మ మున్నీతో హిందీలో మాట్లాడుతూ ఏదేదో చెబుతోంది.

చిన్నప్పట్నుంచీ హైదరాబాద్‌లో పెరగడంవల్ల కాబోలు సుష్మ ఫ్లుయంట్‌గా హిందీలో మాట్లాడగలదు. ఐనా ఈ రోజుల్లో హిందీ రానిదెవరికిలే? చిన్నప్పట్నుంచీ బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్న తనకే హిందీ మాట్లాడలేకపోయినా బాగా అర్థం చేసుకోగలదు. నెల్లూరు వద్ద బుచ్చిరెడ్డిపాలెంలో హైస్కూల్ హెడ్మిస్ట్రెస్‌గా రిటైరైన తను కొన్నాళ్ళపాటు కొడుకు దగ్గరుందామని హైదరాబాద్ వచ్చింది. బుచ్చిరెడ్డిపాలెంలో తనకు సొంత ఇల్లు, ఆస్తిపాస్తులు వున్నాయి.

> భోజనం టైమ్‌కు ఓ త్రీస్టార్ హోటల్‌కు తీసుకెళ్లారు. ఓ మూల మసక చీకట్లో కూర్చున్నారు.
> ''ఇక్కడ బాంబూ షూట్ సూప్ ఫేమసత్తయ్యా. ఫారినర్స్ కూడా ఈ సూప్ తాగడానికి ఇక్కడికి వస్తారు'' అంది సుష్మ.
> కాబట్టే ఆ సూప్‌కి ఆర్డరిచ్చారు.
> చక్రి ''ఓసారి రుచి చూడమ్మా'' అన్నాడు.
> కాసేపటికి పెద్ద బౌల్స్‌లో హాట్ సూప్ వచ్చింది.
> ''మనం ఒళ్ళు బాగాలేనప్పుడు చేసుకునే బార్లీ జావ లేకపోతే సగ్గుబియ్యం గంజికే ఈ పేరు పెట్టి వెదురుకాడలు కొన్ని అందులో పడేశారు'' అనుకుంది సుభద్ర.

''అత్తయ్యా! మీరేం బ్రేక్‌ఫాస్ట్ తింటారు?'' అంటూ వచ్చింది సుష్మ.

''పెసరట్లు పోస్తాలేమ్మా. చక్రికిష్టమని ఉదయమే లేచి పెసరపప్పు నానబోసాను'' అంది సుభద్ర.

''చక్రీ! పెసరట్లా?'' అంటూ ఆశ్చర్యంగా నవ్వింది సుష్మ.

''నా పెళ్ళయ్యాక ఒక్కసారి కూడా తను పెసరట్టు తినగా చూడలేదు. చక్రీ తొందరగా వెళ్లాలంటూ స్నానం చేస్తున్నాడు. ఇద్దరికీ శాండ్‌విచెస్ చేసి డైనింగ్ టేబుల్‌మీద పెట్టాను'' అంది సుష్మ.

కొడుక్కి పెసరట్టు పెట్టాలనుకున్న సుభద్ర ఉత్సాహం నీళ్లు పోసినట్లుగా చల్లబడిపోయింది.

అది గమనించిందేమో సుష్మ ''పోనీలెండత్తయ్యా, మీరు హాయిగా పెసరట్టు చేసుకుని వేడిగా తినండి. మీకు తోడు మున్నీ వుంటుంది'' అంటూ సమాధానం కోసం ఎదురుచూడకుండా వెళ్లిపోయింది.

''పెసరట్టు పోసుకుని తనొక్కత్తే ...
డమా?'' నవ్వొచ్చింది సుభద్రకి.

ఆయన పోయాక చక్రి పెద్ద చదువు... వదిలాక తను కేవలం బ్రతకడానికే ... తినడంలో సంతోషం అనుభవించడానికి ...

కాసేపటి తరువాత లేచి డైనింగ్ రూమ్‌లో ... ఆమెకు శాండ్‌విచ్ తినేసి చేయి కడుక్కుంటు... కనిపించాడు.

''లేచావా అమ్మా!'' అన్నాడు నవ్వుతూ.

అంతలోనే సుష్మ బ్లూ టీషర్ట్, బ్లాక్ జీన్స్ వేసు... హాండ్‌బాగ్ తగిలించుకుని కారు తాళాలు పట్టుకు... రూమ్‌లోంచి వచ్చింది.

ఎడంచేత్తో శాండ్‌విచ్ అందుకుని తింటూ కిచెన్‌లోకి వెళ్లి మున్నీకి ఫైనల్ ఇన్స్‌ట్రక్షన్స్ ఇస్తోంది.

''అత్తయ్యా! నేను చక్రీని డ్రాప్‌చేసి అటే ఆఫీస్‌కెళ్తాను. మీరు బ్రేక్‌ఫాస్ట్, లంచీ అన్నీ కానిచ్చేయండి. కాసేపట్లో మున్నీ పెసరట్టు చేస్తుంది'' అంది.

''నా ఒక్కదానికోసం పెసరట్లెందుకులెమ్మా?'' అందామె.

''అదేంటలాగంటారు? పెసరపప్పు వేస్టయిపోతుంది తినండి'' అంది సుష్మ.

కాసేపటికి చక్రీ, సుష్మ ఆమెకి 'బై...బై' చెప్పి వెళ్లిపోయారు. సుష్మ కారు స్టార్ట్ చేసి స్లోగా రివర్స్ చేసి కాంపౌండ్ దాటించినంతవరకూ చూసిందామె.

బుచ్చిరెడ్డిపాలెంలో తమది లంకంత ఇల్లు. అంత ఇంట్లో మసిలిన తనకు ఈ అపార్ట్‌మెంట్స్ ఇరుకుగా అనిపిస్తాయి.

చక్రి పెసరట్టు తినకపోవడం ఆమెకు బాధ కలిగిస్తోంది. పైగా సుష్మ అతను పెసరట్టు తినగా తాను చూడలేదనడం కోపం కూడా తెప్పించింది.


పెసరట్టూ అల్లం పచ్చడి ఎంతో ఇష్టంగా తింటాడు వాడు. వాడు హాలిడేస్‌లో ఇంటికొచ్చినప్పుడు తను రెండుమూడుసార్లు తప్పక చేసి పెడుతుండేది. పెళ్ళయిన ఓ సంవత్సరానికే పెసరట్టు మర్చిపోయాడా?

స్నానం, పూజ ముగించుకొచ్చిన సుభద్రకి వేడి వేడి పెసరట్టు దానిమీద సన్నగా తరిగిపోసిన ఉల్లిపాయలు, అల్లం చట్నీ తెచ్చిపెట్టింది మున్నీ. దానికి ...పాతికేళ్లుంటాయి.

''ఖాయియే మాజీ ఖాయియే'' అంది ... కూర్చుంటూ.

తినాలనిపించలేదామెకు. అయినా తిన్నా... చింది. ఆ పెసరట్టు గొంతు దిగలేదు. శివుని ... హాలంలా గళంలో నిలిచినట్టుంది.

తాను రిటైరైనాక వాళ్లూ వీళ్లూ ... కొడుకూ కోడలూ హైదరాబాద్‌లో వుండ... కెళ్లి కాలుమీద కాలు వేసుకుని కూ... ఎందుకుంటావమ్మా? శేష జీవితాన్ని ... పక ఇక్కడ ... అనడం ప్రారంభించా...



ఆ మాటకొస్తే తను బుచ్చిరెడ్డిపాలెంలో ఏ ఇబ్బందీ పడడంలేదు. పెద్ద ఇల్లు, చుట్టూ కొబ్బరికాయల చెట్లు, కరివేప, మునగలాంటి అత్యవసరమైన చెట్లతో నిండిన పెరడు, రిటైరైన స్కూలు టీచర్లు రావడం పోవడం, ఇతర స్కూల్స్‌వాళ్ళు ఫంక్షన్స్‌కి పిలవడం, ఇద్దరు ముగ్గురు స్నేహితులు, వాళ్ళంతా ఫామిలీస్‌తో రాకపోకలు, అప్పుడప్పుడూ తనవైపు బంధువుల రాకలు... వీటన్నింటితో టైంపాస్‌కి ఎలాంటి లోటులేదు. ఇంటివెనుక రెండు రూముల్లో తననే ఎన్నో సంవత్సరాలుగా కనిపెట్టుకుని జీవిస్తున్న తిరుపతి, మంగమ్మ తన కనుసన్నల్లోనే మెలుగుతుంటారు.

కొడుకూ, కోడలూ మాటిమాటికీ ఫోను చేసి రమ్మని పిలవడంతో ఆమె ఓ పదిహేనురోజుల క్రితం హైదరాబాద్ చేరింది.

కొడుక్కి అవీ ఇవీ చేసిపెట్టి అతడు తింటుంటే చూడాలని ఉంటుందామెకు.

కానీ ఒక తిండి విషయంలోనేకాక ఇంక అనేక విషయాల్లో కోడలు తనతో విభేదిస్తుండడం, తన అభిప్రాయం ప్రకారం ఏమీ జరగకపోవడం, పైగా కొడుకీ విషయానికేమీ ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆమె హృదయాన్ని గాయపరుస్తోంది.

చక్రి ఇష్టాఇష్టాలు, అభిరుచులు బాగా తెలిసినవారు తన కన్నా ఎవ్వరూ ఉండరని తననుకుంటుంటే అసలు చక్రీ గురించి పూర్తిగా అన్నీ ఆమెకే తెలుసునన్న అభిప్రాయంతో ప్రవర్తిస్తోంది కోడలు.

ఈవాళ పెసరట్ల విషయంలో జరిగిందే మొన్న బెండకాయ పెరుగుపులుసు విషయంలో, అంతకుముందు టమోటాబాత్ విషయంలో కూడా జరిగాయి.

కొడుకూ కోడలూ వచ్చేలోపల రాత్రి భోజనానికని చక్రీకి ఇష్టమని బెండకాయ పెరుగుపులుసు చేస్తే సుష్మ దానివంక పరిశీలనగా చూస్తూ ''దీన్ని చక్రీ తిండానికి నేననుకోనత్తయ్యా'' అంది.

తను తెల్లబోయి ''ఎందుకమ్మా'' అనడిగింది

''ఇది పుల్లగా ఉందండీ. చక్రీ రెండ్రోజుల్నించీ ఎసిడిటీతో బాధపడ్తున్నాడు'' అంది సుష్మ.

గిన్నెడు కమ్మటి పులుసు రెండోనాడు ముష్టీకిచ్చేసారు. ఇలా ఆలోచిస్తుండగా శనివారం కాబట్టి కొడుకూ కోడలూ ఈవాళ తొందరగా వస్తారన్న విషయం గుర్తుకొచ్చిందామెకు.

సాయంత్రం చక్రీ ''అమ్మా! రెడీకా. అలా బైట తిరిగొద్దాం'' అన్నాడు.

ట్యాంక్‌బండ్‌మీద అటూ ఇటూ కార్లో చక్కర్లు కొట్టి ఇందిరాపార్కు చేరారు. అంతసేపు సుష్మ జోరీగలా చక్రీ చెవిలో ఏదేదో వాగుతూనే వుంది. ఏమిటో కంప్యూటర్ల గొడవలు. తనకేం తెలుస్తాయి?

ఆమె చెప్పేది ఓపిగ్గా వింటూ ఆమె సందేహాలకి సమాధానాలిస్తున్నాడు చక్రి.

భోజనం టైమ్‌కు ఓ త్రీస్టార్ హోటల్‌కు తీసుకెళ్లారు. ఓ మూల మసకచీకట్లో కూర్చున్నారు.

''ఇక్కడ బాంబూ షూట్ సూప్ ఫేమసత్తయ్యా. ఫారినర్స్ కూడా ఈ సూప్ తాగడానికి ఇక్కడికి వస్తారు'' అంది సుష్మ.

కాబట్టి ఆ సూప్‌కి ఆర్డరిచ్చారు.

చక్రీ ''ఓసారి రుచి చూడమ్మా'' అన్నాడు.

కాసేపటికి పెద్ద బౌల్స్‌లో హాట్ సూప్ వచ్చింది.

''మనం ఒళ్ళు బాగాలేనప్పుడు చేసుకునే బార్లీ జావ లేకపోతే సగ్గుబియ్యం గంజికే ఈ పేరు పెట్టి వెదురుకాడలు కొన్ని అందులో పడేశారు'' అనుకుంది సుభద్ర.

''ఓ.. సూప్ ఈజ్ ఎక్స్‌లెంటో'' అంటూ ఆ సూప్ గ్రోలింది సుష్మ.


అలా ఆ సూప్ తాగడానికో అరగంట పట్టింది. అది తాగేసరికి సుభద్ర కడుపు నిండిపోవడమేకాదు, చివర్లో వాంతవుతుందని భయపడ్డదామె. మళ్ళా మెనూ చూసి ''పావ్‌భాజీ తిందాం చక్రీ. చాలారోజులైంది'' అంది సుష్మ.

''ఇక నాకేమీ వద్దురా'' అంది సుభద్ర.

''అయ్యో అదేంటత్తయ్యా. సూప్ అపిటైట్ స్టిములెంట్. కాసేపటికి మీకు మహా ఆకలవుతుంది'' అంది సుష్మ. పావ్‌భాజీ వచ్చేలోగా ఆ సూప్ నిజంగానే హరించుకుపోయింది.

మెత్తటి బ్రెడ్‌నే పావ్ అంటున్నారు. దానికేదో కూర లాంటిదిచ్చారు. మసక చీకట్లో అదేంటో కనబడలేదు. రుచి బావుందనిపిస్తోంది.

అదీ పూర్తయ్యాక ఫ్రైడ్‌రైస్, దానికి సైడ్ డిష్‌గా రోగాన్‌జోష్ ఆర్డర్ చేసింది సుష్మ.



## బ్రహ్మాండమైన గంట

సోవియట్ యూనియన్ మాస్కోలో 'కోలోకాల్ గంటస్తంభంలో ప్రపంచంలోకెల్లా మిక్కిలి బ్రహ్మాండమైన గంట అమర్చబడింది. దీని భారం 193 టన్నులు. ఇది ఇరవై మూడు అంగుళాల దళసరితో, ఇరవైఒక్క అడుగుల ఎత్తుగా వుంటుంది.

## టొమాటో కథ

ఒకప్పుడు అందరూ టొమాటోను అందం కోసం ఉపయోగించేవారు. కానీ దానిని ఎవరూ తినేవారు కాదు. యునైటెడ్ స్టేట్స్‌లో దీన్ని 'లవ్ ఆపిల్' అని వ్యవహరించినా, టొమాటోను విషాహారంగా పరిగణించేవారు. యువకులు తాము ప్రేమించిన వారికి ఈ పళ్ళను ఇచ్చేవారు. అందులో గింజలను అందమైన దండలుగా తయారుచేసి యువతులు ధరించేవారు.

1820లో ఒకరోజున 'కొలోనల్ రాబర్ట్‌గిబ్బన్ జాన్సన్ టొమాటో తింటూంటే జనం ఆశ్చర్యంగా, ఆందోళనగా అతనిచుట్టూ మూగిపోయారు. విషాహారం తినడంవల్ల అతడు మరణిస్తాడని అనుకున్నారు. కానీ అతను జీవించేవున్నాడు. ఇంకో టొమాటో తిని చాలా రుచిగా ఉన్నాయని చెప్పాడు. ఆరోజు నుండి కొంతమంది ధైర్యవంతులు దాన్ని తినడం ప్రారంభించారు. కొన్నాళ్ళకి టొమాటోను అందరూ ఉపయోగించడం మొదలుపెట్టారు.

## పేర్లు లేని ఆడపిల్లలు

ప్రాచీన కొరియాలో పుట్టిన ఆడపిల్లలకు అసలు పేరు పెట్టరు. పెళ్ళి అయేదాకా ఏదో ఒక ముద్దు పేరు మాత్రమే వుంటుంది. పెళ్ళి అయేవరకూ వారిని ఆ పేరుతో, తరువాత ఫలానావారి భార్య అని పిలుస్తారు.

- జి.శారద

ఫ్రైడ్‌రైస్ తెలుసు. కానీ ఆ రెండోదేంటో అని భయపడసాగింది సుభద్ర. కానీ తెచ్చాక కాస్త రుచి చూడగానే తెలిసింది అది చిక్కటి మసాలాగల మటన్ కర్రీ అని.

శనివారం అనుకోకుండా దాన్ని తిన్నందుకు బాధపడ్తూ ''వచ్చేవారంలో రెండు రాత్రులు ఉపవాసముంటాను స్వామీ'' అని మొక్కుకుంది సుభద్ర.

''ఏమ్మా డల్‌గా వున్నావు?'' అన్నాడు లిఫ్ట్‌లో చక్రీ.

''ఏం లేదు నాయనా?'' అందామె.

దాదాపు ఏడువందలైనట్లుంది బిల్లు. అమ్మో!

అసలీ జీవితమే ఆమెకి బోరుగా ఉంది. ఏమిటనడిగితే ఏం చెబుతుంది?

ఏమిటో ఈ సిటీ జీవితం? బ్రెడ్డులో కూరగాయలు కుక్కి బెర్గర్లని పేరు పెట్టి అమ్ముతూ బోలెడన్ని డబ్బులు గుంజుతున్నారు.


ప్రతిరోజూ సుష్మ రుచీ పచీలేని వంటలు చేయడం వాటికి గొప్ప గొప్ప పేర్లు పెట్టడం, వాటిని ఈ చక్రీగాడు బావుంది బావుందని తినడం, తినకపోతే ఏమో ఏమిటో అని తనూ తినడం జరుగుతోంది.

చిన్నప్పటి నుంచి కూరగాయలు తేవడం, ఇంటి పనులు చేయడం అలవాటులేని చక్రీ ఇప్పుడు కూరగాయలు తేవడం, వాటిని ఫ్రిజ్‌లో సర్దడమేకాక, వాషింగ్ మెషిన్లో బట్టలు కూడా వేస్తూంటాడు. టీలూ, కాఫీలు పెడుతుంటాడు. ఇవన్నీ చక్రీ చేయడం ఆమె కించుక బాధ కలిగిస్తుంటుంది కూడా.

హైద్రాబాద్‌కు చెందిన చాలా గొప్ప కుటుంబం నుంచి కోడలు వస్తోందంటే తెగ మురిసిపోయిందే తప్ప ఆ ఫాషన్ వెనక లొసుగులుంటాయని గ్రహించలేదు.

లొసుగులంటే, వాటిని నిజంగా లొసుగులనడానికి వీల్లేదుమరి. అవన్నీ సుష్మ సహజ లక్షణాలు.

ఏమాటకామాటే చెప్పుకోవాలిగాని సుష్మ తనని ఏపనీ ముట్టుకోనీదు. దాంతో తన పనులు పనికిరాని పనులేమోనన్న అభిప్రాయం తనకు కలుగుతుంటుంది. సుష్మంటే తనకి జెలసీకాని అయిష్టంకాని అసలేలేదు. వాళ్లిద్దరూ సంతోషంగా తిరుగుతూంటే తనకెంతో ఆనందంగా ఉంటుంది.




కాని చక్రీ ఇష్టాయిష్టాలు తనకన్నా అమెకే బాగా ఎక్కువగా తెలుసునన్న అభిప్రాయం మాటిమాటికీ అమె వ్యక్తపరచడమే తనకు బాధ కలిగిస్తోంది.

ఆమాటకొస్తే పెళ్లయ్యాక భర్త పూర్తిగా తన కబ్జాలో ఉన్నాడని నిరూపించుకు[illegible]డడం ప్రతి భార్యకి ఇష్టమేకదా!

హఠాత్తుగా ఆమెకి తన పెళ్లినాటి తొలిరోజులు. ఆ పరిస్థితులు, సంఘటనలు, ఇంకా జీవించి ఉన్న తన అత్తమామలూ, అన్నీ గుర్తురాసాగాయి.

తన భర్త విశ్వనాథరెడ్డి తల్లిదండ్రుల కొకడే సంతానం. వాళ్లది బుచ్చి దగ్గర్లో ఓ పల్లెటూరు. పది హెకరాల రైతు కుటుంబం వాళ్లది. విశ్వనాథాన్ని బి.ఎస్సీ, బి.యిడ్ చదివించి స్కూల్ టీచర్ని చేశారు. ఆ రోజుల్లో ఆ చదువు ఎంతో గొప్పచదువు. అతడితో బాటు ఫ్రెష్‌గా జాబ్‌లో చేరిన తనని విశ్వనాథం చూసి, ఇష్టపడి, తన తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి వివాహం చేసుకున్నాడు.

తను టౌన్లో పుట్టిపెరిగింది. తండ్రి గవర్నమెంట్ ఉద్యోగి. తల్లి కూడా చదువుకున్న స్త్రీయే. అమ్మ ఇల్లంతా అద్దంలాగా నీట్‌గా పెట్టేది. అటువంటి కుటుంబం నుంచి రైతు కుటుంబంలోకి కోడలుగా వెళ్లింది తను.

మామగారిల్లు చాలాపెద్దది. ఐతే ఏంలాభం? ఒకవైపు వడ్ల బస్తాలూ, మరోవైపు తాళ్లూ వ్యవసాయం పనిముట్లు, బైట పశువులు, వాటికి కుడితి తొట్టెలు, వంటింట్లో కట్టెలపొయ్యి, వీటన్నింటితో తనకీ ఇల్లు అస్తవ్యస్తంగా తోచేది.

తన పెళ్ళయిన కొత్తల్లో భర్త ఆవకాయ నంజుకుని చద్దన్నం తినడం చూసి తను చాలా సిగ్గుపడ్డది.

ఆరోజుల్లో తన పుట్టింట్లో కిరసనాయిల్ స్టవ్ మీదే వంటలు చేసేవాళ్లు. గాసంటే అప్పటికి తెలియదు. అత్తగారిని కిరోసిన్ స్టవ్ కొనమంటే ఆమె, ''ఎందుకమ్మాయి? మన దొడ్లోవి బోలెడన్ని కట్టెలు మనకి పూరకే వస్తుంటేనూ.'' అంది.

''మీకోడలు అదేం స్టయిలు' అన్నారమ్మాయ్ అంతా. నువ్వు కాటుక పెట్టుకోవనీ, ఎక్కువ నగలు పెట్టుకోవనీ, మరిన్ని పూలు పెట్టుకోవని ఆడంగులంతా ఏవేవో అన్నారమ్మాయ్'' అని ఆవిడ చెబుతోంటే తనకి చీకాకు కలిగేది. అక్కడున్న నాల్రోజులూ ముళ్లమీదున్నట్టుండేదామెకి. టౌన్లో తనదైన కాపురంలో అన్నీ తన ఇష్టప్రకారం అమర్చుకొంది. భర్తతో చద్దన్నం మానిపించి ఇడ్లీ, దోసె, ఉప్మా లాంటి టిఫిన్లు తినేటట్టు చేసింది.

ఓసారి అత్తగారు అతడికోసం, గడ్డపెరుగు ఆవకాయ చద్దన్నం పట్టుకొస్తే తను వారించి ''ఇవి వారు మానేశారు'' అంది.

''అదేంటమ్మాయ్. ఇవి విస్సుగాడికి చాలా ఇష్టమైతేనూ'' అందామె తెల్లబోతూ.

''కాని వారిప్పుడు మానేశారత్తయ్యా. చద్దన్నం తింటే స్కూల్లో నిద్రొస్తోందట'' అంది.

అప్పుడావిడ ఎంత నొచ్చుకుని ఉంటుందో తనకిప్పుడు అర్థమౌతోంది.

చక్రీ పుట్టడంతో చాలా సమస్యలొచ్చాయ్. తను బాలింత పత్యం చేయాలనీ, పిల్లాడికి ఉగ్గుపట్టాలనీ

చెప్పే అత్తగారి సలహాలు తను పాత చింతకాయ పచ్చళ్లని కొట్టిపారేసేది.

నామకరణమప్పుడు తన మామగారి నాన్నగారైన మాలకొండారెడ్డి పేరు పిల్లాడికి పెట్టాలని అత్తమామలు సూచించినపుడు తను ససేమిరా ఒప్పుకోలేదు. ఎందుకంటే ఆరోజుల్లో అరెకపూడి కౌసల్యాదేవి నవలలతో ప్రభావితమైన తను కొడుకు పుడితే 'చక్రధర్' అని నామకరణం చెయ్యాలని చాలా ముందే నిశ్చయించుకుంది. వాణ్ణి 'చక్రీ' అని పిలుచుకోవాలని తనెన్నో కలలుగన్నది.

మామగారు ముద్దుగా కొడుకుని 'మాలకొండా' అని పిలిచేసరికి తను చాలాకోపంతో ఈసడించినట్టు మాట్లాడింది కూడా. ఐనా అత్తగారుకానీ, మామగారుకానీ తనని ఏనాడు పల్లెత్తు మాట మాట్లాడలేదు.

తనింట్లో - వంటవార్పులు చేయడం వస్తుసామగ్రీ బట్టలు కొనడం అమర్చడం, అన్నీ తనిష్టంగానే జరిగేవి. పాపం అత్తగారి మనసెంత నొచ్చుకుని ఉంటుందో. ఆమె ఎంత సుగుణవతి! ఎంత నెమ్మదస్తురాలు! ఒక్కనాడైనా భర్తకు తనమీద చాడీలు చెప్పలేదామె-

ఇంట్లో పెద్దలున్నపుడు వాళ్లపట్ల గురుత్వం లేకుండా ప్రవర్తించడం వారినెంతో బాధిస్తుంది. ఆ విషయం తనకు తెలియకకాదు. ఏదో ఉడుకుమోత్తనం, అత్తగారి తెలియని తనంపట్ల చులకన, హేళన, తన్నలా ప్రవర్తించేటట్టు చేసేవి. తనెంతో ప్రేమించే తన భర్తకి జన్మనిచ్చిన మాతృమూర్తి ఆమే నన్న గ్రహింపు తనకి కలిగేదేకాదు.

ఏవిధంగా సుష్మ తనకన్నా చాలా 'అడ్వాన్స్‌డ్' అని తను ఆమె ముందు నోరు విప్పలేకపోతోందో, అదేవిధంగా తను చదువుకున్నదీ అన్నీ తెలిసింది అని తన అత్తగారు తన ముందు నోరు విప్పేదేకాదు.

పొలంపుట్రా అమ్మేసి కొడుకు దగ్గరుండాలనుకున్నా వాళ్లు తన దగ్గరుండలేక ఆ ఆలోచన మానుకుని తమ వూళ్లోనే ఉండిపోయారు. వ్యవసాయం యధావిధిగా సాగుతూనే ఉండేది.

వారి నిష్క్రమణ తర్వాత విశ్వ బాగా డల్ అయిపోయాడు. తల్లిదండ్రుల్ని తను సరిగా చూసుకోలేకపోయాడన్న ఫీలింగ్ అతనికుండేదేమోనని తనకిప్పుడనిపిస్తోంది.

చాలామంది అత్తాకోడళ్లకి అర్థంకాని విషయం- తామిద్దరిమధ్య సయోధ్య లేనపుడు మధ్య నలిగేది ఇంట్లో మగవాడనీ, అటువంటి పరిస్థితుల్లో అతనికి మనశ్శాంతి ఉండదనీ, ఉన్నట్టు కనిపిస్తే అతను నటిస్తున్నాడనీ-

ఆనాడు నిష్క్రమించిన అత్తమామలు ఎప్పుడైనా చుట్టం చూపుగా రావడం తప్ప చాలావరకూ తనతో బాంధవ్యం తగ్గించేశారు.

వాళ్ల మనసులెంత గాయపడి ఉంటాయో!

అంతలోనే చక్రి పదేళ్లవాడుగా ఉన్నప్పుడు విశ్వం గుండెపోటుతో మరణించాడు.

ఆ తర్వాత కూడా తను అత్తమామల్ని పట్టించుకోకుండా చక్రీని ప్రయోజకుడిగా తీర్చిదిద్దడానికై శ్రమించింది.

పొలాలపై వచ్చే ఆదాయం సంవత్సరానికి రెండుసార్లు తనకు చేరేది. తనలాంటిదానికి వాళ్లు డబ్బెందుకివ్వాలి?

చక్రీ చదువుకు, ఇల్లు కట్టడానికి బోలెడంత డబ్బు కర్చయింది.

చక్రీ పెళ్లిలో కూడా వాళ్లిద్దరూ అగంతకులుగానే మిగిలిపోయారు. పెత్తనమంతా తనవైపు వాళ్లదే సాగింది.

తన అత్తమామలిద్దరూ పల్లెవాడలో పండుటాకుల్లా సజీవులై ఉన్నారు. తరతరాలుగా వాళ్లనే ఆశ్రయించుకున్న పాలేరు కుటుంబం, వారాపల్లెలో సంపాదించుకున్న మంచితనం వారిని కాపాడుతున్నాయ్.

ఐనా మనుషుల ఆదరాభిమానాలు కాదు కావాల్సింది. భగవంతుని దయవల్ల వాళ్లు ఆరోగ్యంగా ఉన్నారు.

గతంలో తను చేసిన పొరపాట్లన్నీ ఆమె కళ్లముందు కదలాడి, పశ్చాత్తాపంతో బాధతో ఆమె కళ్లు చెమర్చాయి.

ఈనాడు సుష్మకీ తనకీ మధ్య ఉన్న జెనరేషన్‌గాప్, కల్చర్‌గాప్ ఆనాడు తనకూ, తన అత్తమామలకూ మధ్య ఉండేది.

కాని ఎంత జెనరేషన్ గాప్ ఉన్నా మానవత్వపు విలువలను, మానవ సంబంధాలను విస్మరించడం చాలా తప్పు.

'అత్తమామల పట్ల గౌరవం' అన్న త్రాచులో తననీ సుష్మని ఉంచి తూస్తే తనకన్నా సుష్మ బరువే ఎక్కువగా ఉంది. నిజానికి సుష్మ ప్రవర్తనలో ఎటువంటి లోపమూ లేదు. గతం ఓ భూతద్దంలా మారి దాన్ని కేవలం మాగ్నిఫైచేసి చూపుతూ తనలో అపోహలను, అపార్థాలను రెచ్చగొడుతోంది.


ఇదంతా ఆలోచించాక ఆ మధ్యాహ్నం ఆమె ప్రశాంతంగా నిద్రపోయింది.

సాయంత్రం చక్రీ రాగానే ''చక్రీ, నాకు సాధ్యమైనంత త్వరగా నెల్లూరికి రిజర్వేషన్ చేయించు. మీ నాన్నమ్మా తాతయ్యలను చూడాలని మనసు పీకుతోంది. ఎలా ఉన్నారో ఏమో పాపం'' అంది.

గద్గద స్వరంతో అమ్మ చెప్పే మాట వింటూ ఆమెని విచిత్రంగా చూశాడు చక్రి.

★

## హీరోయిన్ల గ్లామర్ ముచ్చట్లు





బాహ్య సౌందర్యం కంటే ఆత్మ సౌందర్యం ముఖ్యం అంటారు చాలా మంది. కానీ సినీ ప్రపంచానికి మాత్రం అది వర్తించదు. ఎందుకంటే అది రంగు రంగుల ప్రపంచం కాబట్టి. ఈ రంగు రంగుల ప్రపంచంలో గ్లామర్ అనేది చాలా ముఖ్యం. హీరోయిన్‌గా అవకాశాలు రావాలంటే ముందు గ్లామర్ ఉండాలి. పెర్ఫార్మెన్స్ అనేది అనుభవం ద్వారా సంపాదించుకోవచ్చు. ఈ పాయింట్‌మీద ఎవరేమంటున్నారో చూడండి.

**భానుప్రియ:** ఎవరికైనాసరే ఆత్మసౌందర్యం ప్రధానం. మృదువైన ప్రవర్తనా విధానం, కోమలత్వం, సహనం, ఎవరికీ ఇబ్బంది కలగని విధంగా నడుచుకునే తీరు... వంటి గుణగుణాలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఆ తర్వాత కట్టు, బొట్టు, అందం, అలంకారాలు పరిగణనలోకి వస్తాయి.

**రంభ:** నేను పోషించే పాత్రలకు మోడ్రన్ డ్రెస్‌లే బాగుంటాయి. చీరలో కూడా నేను చాలా అందంగా ఉంటాననుకోండి. జీన్స్, టీ షర్ట్‌లు, సల్వార్ కమీజ్‌లు అంటే నాకు చాలా ఇష్టం. అయితే పొద్దస్తమానూ సినిమాల్లో మోడ్రన్ డ్రెస్‌ల్లో దర్శనమిస్తుండడంవల్ల ఇంట్లో చక్కగా చీరలు కట్టుకుంటాను.

- నేస్తం

